విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం


MANA VAARTHA






హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల,సిద్దిపేట మంగళవారం 4 మార్చి 2025 పేజీలు : 4 వేల : 2.00


## గిర్ వన్యప్రాణుల అభయారణ్యంలో సింహాల సఫారీలో ప్రధాని నరేంద్ర మోదీ





వన్యప్రాణి దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్‌లోని జునాగఢ్ జిల్లాలోని గిర్ వన్యప్రాణుల అభయారణ్యంలో సింహాల సఫారీకి వెళ్లారు.ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం నాడు, నేను గిర్‌లో సఫారీకి వెళ్లాను, ఇది మనందరికీ తెలిసినట్లుగా, ఇది గంభీరమైన ఆసియా సింహానికి నిలయం. గిర్‌కు రావడం కూడా నేను గుజరాత్ సీఎంగా పనిచేసినప్పుడు మేము కలిసి చేసిన పనిని గుర్తుచేస్తుంది,' అని చెప్పాడు.ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ%ొ% 'ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా గిర్ అడవుల్లో ఈ ఉదయం సఫారీకి వెళ్లాను. ఆసియా సింహాలకు గిర్ అటవీ ప్రాంతం నిలయమనే విషయం తెలిసిందే. గిర్ పర్యటన నేను గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడు చేపట్టిన ఎన్నో పనులకు సంబంధించిన జ్ఞాపకాలను మళ్లీ గుర్తు చేసింది. గత అనేక సంవత్సరాలుగా చేపట్టిన సమష్టి ప్రయత్నాల కారణంగా ఆసియా సింహాల జనాభా క్రమంగా పెరుగుతోంది. ఆసియా సింహాల ఆవాసాలను సంరక్షించడంలో గిరిజన సమూహాలు, చుట్టుపక్కల ప్రాంతాల మహిళల పాత్ర కూడా ప్రశంసనీయం.





మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## వరంగల్‌లో గాడితప్పుతున్న గాలి నాణ్యత

# ప్రజలు పీల్చే గాలి దారుణం




వరంగల్ నగరంలో ఎయిర్ క్వాలిటీ పడిపోతోంది. ఇండస్ట్రీలు సరైన ప్రమాణాలు పాటించకపోవడం, పెట్రోల్, డీజిల్ వెహికల్స్ నుంచి వెలువడే కాలుష్యం రోజురోజుకూ పెరిగిపోతోంది. సమ్మర్ సీజన్ స్టార్ట్ అయ్యిందంటే కన్ స్ట్రక్షన్ వ్యర్థాలు, చెత్తను ఎక్కడికక్కడ తగులబెడుతుండటం వల్ల కూడా గాలి నాణ్యత దెబ్బతింటోంది. ఫలితంగా ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్(ఏక్యూఐ)లో పీఎం10, పీఎం2.5 లెవెల్స్ పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా డంపింగ్ యార్డు ఎఫెక్ట్ ఉన్న మడికొండ, రాంపూర్ చుట్టు పక్కల ప్రాంతాల్లో ఎయిర్ క్వాలిటీ దెబ్బతినగా, వాయు కాలుష్యంతో అక్కడి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.గాడితప్పుతున్న గాలి నాణ్యత..వరంగల్ నగరం రాష్ట్ర రెండో రాజధానిగా డెవలప్ అవుతుండటంతో ఇండస్ట్రీస్ ఏర్పడుతున్నాయి. ఆఫీసులు, విద్య, ఉద్యోగ, ఉపాధి పనులు, ఇతర అవసరాల కోసం సిటీకి వచ్చే వెహికల్స్ లక్షల్లోనే ఉంటున్నాయి. వాటి నుంచి వెలువడే సల్ఫర్ డైఆక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్స్, అమ్మోనియా, తదితర కాలుష్య కారకాలతో ఎయిర్ క్వాలిటీ దెబ్బతింటోంది. సిటీలో ప్రతి నెలా ఎయిర్ క్వాలిటీని టెస్టు చేసేందుకు వరంగల్ మీసేవ, హనుమకొండలోని కుడా ఆఫీస్, బాలసముద్రంలోని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆఫీస్, నక్కలగుట్ట ఈసేవ కేంద్రాల వద్ద శాంప్లింగ్ టెస్ట్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. ప్రతి నెలా పీసీబీ ఆధ్వర్యంలో వాటిని మానిటర్ చేస్తుండగా, సమ్మర్ సీజన్ వచ్చిందంటే పార్టిక్యులేట్ మేటర్ (పీఎం) లెవల్స్ మారిపోతున్నాయి.సాధారణంగా పీఎం10 లెవెల్స్ 60 మైక్రోగ్రామ్స్ పర్ క్యూబిక్ మీటర్ ఉండాల్సినప్పటికీ వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉండే నక్కలగుట్ట శాంప్లింగ్ స్టేషన్?లో పీఎం10 లెవల్స్ 100 దాటుతున్నాయి. పీఎం10 లెవెల్స్ వంద దాటితే ఊపిరితిత్తులతోపాటు హార్ట్ డిసీజెస్ వచ్చే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. మిగతా చోట్లా పీఎం10 లెవల్స్ 60 నుంచి 100 లోపే ఉండగా, పెద్దగా సమస్యలు ఉండవని ఆఫీసర్లు స్పష్టం చేస్తున్నారు.మడికొండలో డేంజర్ బెల్స్..సిటీ వ్యాప్తంగా సీజన్ ను బట్టి పీఎం10, పీఎం2.5 లెవెల్స్‌లో హెచ్చుతగ్గులు ఉంటుండగా, డంప్ యార్డు ప్రభావిత గ్రామాల్లో వాటి లెవెల్స్‌చాలా ఎక్కువగా ఉంటున్నాయి. డంప్‌యార్డు నుంచి వచ్చే పొగ, దుమ్ము, ధూళి కారణంగా మడికొండ, రాంపూర్ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎయిర్ క్వాలిటీ చాలా పూర్ గా ఉంటోంది. ఇటీవల డంప్ యార్డును తరలించాలని స్థానికులు ఆందోళనకు దిగగా, జీడబ్ల్యూఎంసీకి చెందిన ఆఫీసర్లు ఫీల్డ్ విజిట్ చేశారు.ఈ క్రమంలో అక్కడి ఎయిర్ క్వాలిటీని చెక్ చేయగా, పీఎం2.5 లెవెల్స్ సగటున 243 మైక్రోగ్రామ్స్ చూపించింది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నార్మ్స్ ప్రకారం పీఎం2.5 లెవెల్స్ ఏడాదికి సగటున 40 మైక్రోగ్రామ్స్ పర్ క్యూబిక్ మీటర్ ఉండాలి. మడికొండ చుట్టుపక్కల ప్రాంతాల్లో 200దాటి చూపిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. అక్కడి ప్రజల్లో చాలావరకు శ్వాసకోశ సమస్యలు కనిపిస్తున్నాయి. కొంతమంది ఇప్పటికే ఆస్తమా బారిన కూడా పడ్డారు. ఈనేపథ్యంలోనే అక్కడి ప్రజలు డంపింగ్ యార్డును తరలించాలని నెల రోజులుగా ఉద్యమం కొనసాగిస్తున్నారు. కంట్రోల్ చేయకపోతే ముప్పే..వాహనాలు, ఇండస్ట్రీలు, కన్ స్ట్రక్షన్స్ తదితర కారణాల వల్ల కాలుష్యం పెరిగిపోతుండటం కలవరానికి గురి చేస్తుండగా, ముందు సమస్య ఇంకా తీవ్రమయ్యే అవకాశం ఉంది. కాలుష్య నియంత్రణకు చర్యలు నామమాత్రంగా కూడా కనిపించడం లేదు. ఎక్కడికక్కడ చెట్లను నరికివేస్తుండగా, రోజురోజుకు పెట్రోల్, డీజిల్ వాహనాల సంఖ్య పెరిగిపోతోంది. ఫలితంగా తొందర్లోనే హైదరాబాద్ తర్వాత వరంగల్ కూడా కాలుష్య నగరాల జాబితాలో చేరే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కాలుష్య నియంత్రణకు ప్రతిఒక్కరూ బాధ్యతగా చర్యలు తీసుకోవాలని, లేకపోతే భవిష్యత్తుకు ముప్పు తప్పదని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు.

## వెంటనే పిల్లల్ని కనండి

### : తమిళనాడు సీఎం స్టాలిన్




తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కొత్తగా పెళ్లి చేసుకున్న జంటలు వెంటనే పిల్లల్ని కనాలని చెప్పారు.వీలైతే ఒక్కో జంట ఎక్కువ మంది పిల్లల్ని కనాలని తమిళనాడు యువ జంటలకు పిలుపునిచ్చారు.వారికి తమిళ పేర్లు పెట్టాలని అన్నారు.డీలిమిటేషన్ ఆధార్ పార్లమెంటర్ నియోజకవర్గాల విభజన జరగొచ్చని దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన చెందుతున్న క్రమంలో సీఎం ఎంకే స్టాలిన్ ఇలా చేస్తే రాష్ట్రానికి కొంత మేలు జరుగుతుందని అన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఇలాంటి ప్రకటన చేసిన ఒకరోజు తర్వాత స్టాలిన్ ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.నాగపట్నంలో జరిగిన ఓ సామూహిక వివాహ కార్యక్రమంలో స్టాలిన ఈ వ్యాఖ్యలు చేశారు. గతంలో ఫ్యామిలి ప్లానింగ్ పై ఫోకస్ చేశాం.. ఇప్పుడు అవసరం లేదని అన్నా రు. కేంద్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న డీలిమిటేషన్ ప్రక్రియలో దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

## టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్క కొమురయ్య విజయం



ఆదిలాబాద్–నిజామాబాద్– కరీంనగర్–మెదక్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక ల్లో బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య ఘన విజయం సాధించారు.మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలుపొందారు. బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన మల్క కొమురయ్యకు తెలంగాణ గవర్నమెంట్ ఆల్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్, టీయూటీఎఫ్ మద్దతు పలికాయి. కొమురయ్య గెలుపునకు తీవ్రంగా కృషిచేశాయి. మల్క కొమురయ్యకు 12,959 ఓట్లు పోలయ్యాయి.మరోవైపు.. నల్లగొండ – ఖమ్మం – వరంగల్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్‌టీయూ అభ్యర్థి శ్రీపాల్ రెడ్డి ఘన విజయం సాధించారు. యూటీఎఫ్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిపై ఆయన రెండో ప్రాధాన్యత ఓట్లతో గెలుపొందారు. కాసేపట్లో ఈ విజేతను కూడా అధికారికంగా ప్రకటించనున్నారు. కాగా, ఈ ఎన్నికల్లో యూటీఎఫ్ అభ్యర్థి చివరి వరకూ పోటీ ఇచ్చారు. నర్సిరెడ్డి తర్వాతి స్థానంలో స్వతంత్ర అభ్యర్థి హర్షవర్ధన్, మరో స్వతంత్ర అభ్యర్థి పూలరవీందర్ ఉన్నారు. ఇక ఐదో స్థానంలో బీజేపీ అభ్యర్థి సరోత్తమ్‌రెడ్డి నిలిచారు.

## సంగారెడ్డి జిల్లాలో ఆస్తి కోసం

# అమ్మను చంపేసిండు

మద్యానికి బానిసై తరచూ గొడవ పడుతూ కుటుంబానికి భారం అయినా.. అన్నీ భరిస్తూ పోషిస్తూ వస్తున్న తల్లిని కిరాతకంగా పొడిచి చంపడం సంగారెడ్డి జిల్లాలో కలకలం రేపింది.వివరాల్లోకి వెళ్తే.. సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపల్ పరిధి డివినో విల్లాస్ లో జరిగింది ఈ దారుణ ఘటన. తాగుడుకు బానిస అయిన నవారు కార్తీక్ రెడ్డి తల్లి రాధిక పై కత్తితో దాడి చేశాడు. ఆస్తి తనపేరున రాయాలని, అడిగినంత డబ్బు ఇవ్వాలని తాగుడు మత్తులో కన్న తల్లి అని మరిచి చంపేశాడు.కత్తితో దాడి చేయడంతో తీవ్రంగా గాయపడిన రాధికను కుటుంబ సభ్యులు హుటాహుటిన సిటిజన్ ఆసుపత్రికి తరలిచారు. తీవ్రంగా రక్త స్రావం జరగడంతో చికిత్స పొందుతూ రాధిక మృతి చెందారు.సోమవారం ఉదయం దారుణానికి పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని నిందితున్ని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సమాజ అభివృద్ధి ఫలాలలకు మూలం సైన్స్...




**వేములవాడ మార్చి 03 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

వేములవాడ జడ్.పి. హెచ్.ఎస్ స్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులు సైన్స్ ఎక్సిబిషన్ నిర్వహించారు. దీనిలో 150 సైన్స్ ఎక్సబిట్స్ ని ప్రదర్శించారు. వేస్ట్ మానేజ్మెంట్ అంశం పైన పోస్టర్ తయారీ ప్రదర్శన కూడా నిర్వహించారు. గొప్ప శాస్త్రావేత్తలు, వారి పరిశోదనలు అనే అంశం పైన ఉపన్యాస పోటీ లు నిర్వహించడం జరిగింది. విద్యార్థులు ప్రదర్శించిన వర్కింగ్ మోడల్స్ అందరిని ఆకట్టు కున్నాయి. తరువాత ముగింపు సమావేశం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ బి. బన్నాజీ మాట్లాడుతూ, సైన్స్ దినదినభివృద్ధి చెందుతూ నేడు మనం అనుభవిస్తున్న అనేక సౌకర్యాలు అధించిందని, ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల లో సైంటిఫిక్ టెంపర్ అభివృద్ధి చెంది దేశాభివృద్ధి లో భాగస్వాములు అవుతారని, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సైన్స్ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియచేసారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమాలలో పాఠశాల హెచ్ ఏం బి బన్నాజీ, ఉపాధ్యాయులు కృష్ణ,బాలరాజు,రాధికా,అరుంధతి,హరికృష్ణ,యాదగిరి,సత్యనారాయణ,మాదవి,సరళ,సరిత, స్వాతి, రవీందర్రావు,సవిత, సి ఆర్ పి శ్రీనివాస్, విద్యార్థుల తల్లి, తండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

## లారీ డికొనీ చేపల వ్యాపారి దుర్మరణం

**వాజేడు మార్చి 3 మనవార్త**



చేపల వ్యాపారం చేసుకుంటున్న మంచాల అచ్చుయ్య (65) ధ్విచక్ర వాహనాన్ని లారీ డికోట్టడంతో దుర్మరణం చెందాడు. వాజేడు మండలంలోని అయ్యవారిపేట గ్రామంలో విషదాఛాయాలు అలుముకున్నాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తెలంగాణ ఛత్తిస్గడ్ బోర్డర్ లో ఉన్న బీజపూరం జిల్లా బుపాలపట్నం మండలంలోని తాళ్లగూడెం గ్రామనికి తన రెండవ భార్య తల్లి ఇంటికి ఆదివారం రోజున ఉదయం వెళ్లాడని, సోమవారం రోజున మధ్యాహ్నం సమయంలో రోడ్డుపై తన నడుపుతూన్న ధ్విచక్ర వాహనన్ని లారీ డీకొనడంతో చనిపోయాడు. డీకోట్టిన లారీ డ్రైవర్ పరరిలో ఉన్నడని తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

### రాంపూర్ గ్రామ శివారులోని ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని

## హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసిన రెవెన్యూ అధికారులు

**కొల్చారం మార్చి 03(మన వార్త):**



కొల్చారం మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో కబ్జాకు గురైన కప్పల కుంట, తేనెల కుంటలో మొత్తం10 ఎకరాలు ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని, హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశామని కొల్చారం రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ అన్నారు.సోమవారం నాడు తహసీల్దార్ గఫర్ మియా ఆదేశాల మేరకు కొల్చారం మండలం రాంపూర్ గ్రామ శివారులోని సర్వే నెంబర్ 373 కబ్జాకు గురైన 10 ఎకరాల ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డులను రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ ఏర్పాటు చేయడం జరిగిందని. ఇట్టి భూమిలో ఎలాంటి వ్యవసాయ పనులు చేపటవద్దని, ఎవరైనా చేపడ్తే రెవెన్యూ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుసుంటామని ప్రభాకర్ అన్నారు. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ నాగరాజు, రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు, తదితరులు ఉన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందచేసిన ఎమ్మెల్యేసునీతా రెడ్డి



**కొల్చారం మార్చి 03(మన వార్త):**

సీఎం రిలీఫ్ ఫండ్ ను లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు.సోమవారం నాడు కొల్చారంమండలం రాంపూర్ గ్రామానికి చెందిన ఉస్కీ అనుషకు నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి 48 000 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గల్వ ఇంద్రసేనారెడ్డి, వేమారెడ్డి, భాస్కర్ రెడ్డి,గొల్ల శ్రీనివాస్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## కరాటే లో గోల్డ్ మెడల్ సాధించిన కిడ్స్ కాన్వెంట్ స్కూల్ విద్యార్థి ఉప్పుల పవన్ రాజ్...



**వేములవాడ మార్చి 03 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

వేములవాడ ఒకినవా మాస్టర్ అకాడమీ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే పోటీలలో వేములవాడ కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ చెందిన 9వ తరగతి చదువుతున్న ఉప్పుల పవన్ రాజ్ గోల్డ్ మెడల్ సాధించాడు ఉప్పుల పవన్ రాజుకు సర్టిఫికెట్ తో పాటు మెడల్ అందజేశారు కరాటే లో ప్రతిభ చూపించిన పవన్ రాజును కిడ్స్ కాన్వెంట్ స్కూల్ కరస్పాండెంట్ నరాల దేవేందర్, ప్రిన్సిపాల్ దరక్షన్ వసూపియా, స్కూల్ టీచర్స్ అభినందించారు.

## చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందెలా పటిష్ట చర్యలు



**-రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి...**

**-రాబోయే 10 రోజుల పాటు అధికారులు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరాను పర్యవేక్షించాలి...**

**-ఎత్తిపోతల పథకాలకు వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చర్యలు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 03 / మన వార్త జిల్లా ప్రతినిధి**

చివరి ఆయకట్టు వరకు రైతులకు సాగు నీరు సరఫరా అందెలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. సోమవారం రోజు రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి యాసంగి సాగు నీటి సరఫరా , నీటి పారుదల శాఖ పని తీరు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ యాసంగి పంట సంరక్షణకు రాబోయే పది రోజులు చాలా కీలకమని , అధికారులు అప్రమత్తంగా ఉంటూ సాగు నీరు , విద్యుత్తు సరఫరా అవసరమైన మేర పంట పొలాలకు చేరేలా చూడాలని , వ్యవసాయ శాఖకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని సిఎస్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. భారీ నీటి పారుదల శాఖ పరిధిలోని రిజర్వాయర్లలో అవసరమైన మేర సాగునీరు అందుబాటులో ఉందని , పంటలకు సమృద్ధిగా నీరు విడుదల చేయడం జరుగుతుందని , విడుదల చేసిన నీరు చివరి ఆయకట్టు వరకు చేరేలా అధికారులు సమర్ధ వంతమైన పర్యవేక్షణ చేయాలని అన్నారు. యాసంగి లో 77 లక్షల ఎకరాలలో సాగు జరుగుతోందని , ముఖ్యంగా వరి పంట 54.82 లక్షల ఎకరాల సాగు జరిగిందని , గత సంవత్సరం కంటే 2 లక్షల 70 వేల ఎకరాలు వరి , లక్ష ఎకరాల మొక్కజొన్న పంట అధికంగా పండుతుందని అన్నారు. సిద్దిపేట , జనగామ , నల్గొండ , సూర్యాపేట , యాదాద్రి , వనపర్తి మొదలగు జిల్లాలో కొన్ని సమస్యలు ఉన్నాయని వీటిని పక్కగా పర్యవేక్షిస్తూ పొలాలు ఎండిపోకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. చివరి ఆయకట్టు పొలాలకు సాగునీరు రాక పోవడం , భూగర్భ జలాలు తగ్గిపోవడం వల్ల కొంత మేరకు రైతులు ఇబ్బందులకు గురి కావడం గమనించామని అన్నారు. ప్రాజెక్టు నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్లకు సూచించారు. ఎస్సారెస్పీ , ఎస్సారెస్పీ స్టేజి 2 , నాగార్జున సాగర్ , ఏఎంఆర్ లిఫ్ట్ , కల్వకుర్తి , ఇతర ప్రాజెక్టుల కింద నిర్దేశిత పంట పొలాలకు సాగునీరు అందాలని సీఎస్ తెలిపారు. రాబోయే 10 రోజుల్లో క్షేత్రస్థాయి నుంచి వచ్చే డిమాండ్ అనుగుణంగా సాగునీరు విడుదల చేస్తూ రైతుల పొలాలు ఎండి పోకుండా కాపాడాలని సిఎస్ ఆదేశించారు. ఎత్తిపోతల పథకాలకు , వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఎక్కడ లోటు రాకుండా చూసుకోవాలని సీఎస్ డిస్కం అధికారులకు సూచించారు. ప్రస్తుతం ఉన్న పీక్ డిమాండ్ కు మరో 10 నుంచి 15 శాతం పెరిగినా తట్టుకునెలా విద్యుత్ వ్యవస్థ సన్నద్ధంగా ఉండాలని సీఎస్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న గురుకులాలు , రెసిడెన్షియల్ పాఠశాలల్లో కలెక్టర్ , అదనపు కలెక్టర్ ల తనిఖీ తర్వాత పరిస్థితులలో మార్పులు వచ్చాయని , పిల్లలకు అందించే ఆహార నాణ్యత పెరిగిందని , కామన్ మెన్యూ డైట్ పక్కాగా అమలు అవుతుందని అన్నారు. సింగిల్ యూసెజ్ ప్లాస్టిక్ నిషేధం సంబంధించి ప్రజలను భాగ స్వామ్యం చేస్తూ చర్యలు తీసుకోవాలని సిఎస్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు , ఎలక్ట్రిసిటీ , వ్యవసాయ , ఇరిగేషన్ , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాను అడ్డుకట్ట వేయాలి..



**-జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం...**

**జమ్మికుంట మార్చి 03( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట మండల పరిధిలోని విల్లాసాగర్, గంద్రపల్లి, తనుగుల, వావిలాల, గ్రామాల మానేరు నది పరివాహక ప్రాంతం నుండి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం అన్నారు. మానేరు పారివాహక ప్రాంతం గ్రామ ప్రజలు, రైతులు, అక్రమంగా మానేరు నుండి ఇసుక తీయడం వలన భూగర్భ జలాలు అడుగంటి మానేరు వాగును అనుకొని ఉన్న రైతుల పంట పొలాలకు నీరు అందక పంట పొలాలు ఎండుతున్నాయని ఇప్పటికైనా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి మానేరు పరివాహక ప్రాంతం నుండి ఇసుకను అక్రమంగా తవ్వకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని రైతులు మా దృష్టికి మా పాలకవర్గం దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. అక్రమంగా ఇసుకను తరలించే ట్రాక్టర్లు అతివేగంతో నడుపుతూ అనేక ప్రమాదాలకు కారణంగా మారుతున్నాయని, ఈ మధ్యకాలంలో అతివేగం వలన అనేక ప్రమాదాలు జరిగాయని,ప్రమాదంలో ఒక కుటుంబం పెద్ద దిక్కు చనిపోయి ముగ్గురు పిల్లలు అనాధలు అయ్యారని ఆవేదన వ్యక్తం చేశార వాహనాలకు సంబంధించిన ఎలాంటి పత్రాలు లేకుండా, పత్రాలు కలిగివున్న ట్రాక్టర్లు అతివేకంగా వెళ్లకుండా ట్రాక్టర్లకు ఆర్టి ఏ అధికారులు లాకులు బిగించిన, ఆ లాకులను తొలగించి అధిక వేగంతో టాక్టర్లను నడుపుతూ అనేక ప్రమాదాలకు కారణం అవుతున్నారని, ఈ విషయమై రైతులు స్వయంగా రెవెన్యూ అధికారులకు పోలీస్ అధికారులకు సమాచారం ఇచ్చినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఏంటని చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అక్రమ రవాణా పై జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, ఇన్చార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్, నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు దృష్టికి తీసుకెళ్లి ఇసుకను అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వాళ్ళ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. జమ్మికుంట మండల రెవెన్యూ అధికారులు, పోలీస్ సిబ్బంది మైనింగ్ అధికారులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వారికి ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. ఇసుకను రవాణా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమయ్యారని అన్నారు. ఇప్పటికైనా స్థానిక అధికారులు అక్రమంగా ఇసుక రవాణా చేసే వారి పైన ఉక్కు పాదం మోపి రైతుల పొలాలు ఎండిపోకుండా, పొలాలకు నీటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని, అలాగే అతివేగంతో నడిపే ట్రాక్టర్లను గుర్తించి ఆ వాహనాలు సీజ్ చేయాలని వారు అధికారులను కోరారు.

## కేంద్రమంత్రి బండి సంజయ్ ను కలిసిన పట్టణ బిజెపి అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్..



**వేములవాడ మార్చి 03 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను సోమవారం రోజున కరీంనగర్ లోని వారి కార్యాలయంలో వేములవాడ పట్టణ బిజెపి అధ్యక్షుడు రావల్లి శ్రీధర్ మర్యాదపూర్వకంగా కలిశారు.. రానున్న వేములవాడ మున్సిపల్ ఎన్నికల గూర్చి బండి సంజయ్ తో చర్చించారు. బండి సంజయ్ మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలలో తీసుకువెళ్లాలని సూచించారు. రాబోయే వేములవాడ మున్సిపల్ ఎన్నికలలో కాషాయ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా బిజెపి కార్యకర్తలు సైనికుల పని చేయాలని అన్నారు.

## రంగంపేటలో ఫర్టిలైజర్ షాప్ తనిఖీ వ్యవసాయ అధికారి శ్వేతా కుమారి




**కొల్చారం మార్చి 03(మన వార్త):** కొల్చారం మండల పరిధిలోని రంగంపేట గ్రామంలోని శ్రీ లక్ష్మి ఫర్టిలైజర్స్,పెస్టి సైడ్, సీడ్స దుకాణాలను కొల్చారం మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు తనిఖీలో భాగంగా స్టాక్ రిజిస్టర్ అలాగే ఎంఆర్పి ధరలకు రైతులకు ఇస్తున్నారా లేదా అని బిల్ బుక్ లను పరిశీలించారు. అలాగే రైతులకు ఎమ్మార్పీ ధరలకే ఇవ్వాలని ఆమె ఫర్టిలైజర్ షాపు యజమానికి సూచించారు షాపులో ఎమ్మార్పీ ధరల పట్టికను ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు.

## వేములవాడ ప్రభుత్వ బీసీ కాలేజ్ బాయ్స్ హాస్టల్ లో హెల్త్ క్యాంప్



**వేములవాడ మార్చి 03 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** జిల్లా బిసి డెవలప్మెంట్ ఆఫీసర్ రాజ మనోహర్ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ప్రభుత్వ బిసి కాలేజ్ బాయ్స్ హాస్టల్ నందు మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు సుమారు 95 మంది విద్యార్థులకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి తగిన మందులు ఇచ్చారు ప్రస్తుత పరిస్థితులలో హాస్టల్లో విద్యార్థుల్లో ఎక్కువ శాతం దురద మరియు గొంతు సమస్యలు ఉన్నాయని వాటికి తగిన టాబ్లెట్స్ వాడుతూ వ్యక్తిగత శుభ్రత పాటించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వేములవాడ బిసి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కే లక్ష్మీనారాయణ మరియు ప్రభుత్వ వైద్యులు డాక్టర్ విక్రమ్ సూపర్వైజర్ శోభరాణి ఆశ వర్కర్లు కవిత శ్యామల తదితర సిబ్బంది హాస్టల్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## తీరనున్న కొత్తపల్లి ప్రజల చిరకాల సమస్య..



**-ఫుట్ ఓవర్ వంతెనకు స్థలపరిశిలన.**

**జమ్మికుంట, మార్చి 03( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట రైల్వే స్టేషన్లో కాలినడక వంతెన నిర్మాణానికి సంబంధించిన స్థల అనుకూలతలను అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ పరిశీలించారు. హుజూరాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మరియు మాజీ మంత్రి ప్రస్తుత మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ ను జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న, హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎం డి సలీం పాషా లు నాలుగురోజుల క్రితం హైదరాబాద్ లోని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలసి కొత్తపల్లి ప్రజల సమస్యలపై స్థానికులు సంతకాలు చేసిన వినతిపత్రాన్ని అందజేశారు. కొత్తపల్లి గ్రామం నుండి జమ్మికుంట రైల్వే స్టేషన్ బయటకు వెళ్ళేటానికి ఫుట్ బోర్డు వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేసి,సత్వరమె సమస్య పరిష్కారం చేయాలని విజ్ఞప్తి చేయగా. స్పందించిన ఈటెల రాజేందర్ రైల్వే అధికారులకు మోఖ మీద స్థల పరిశీలన చేయాలని అదేశాలు ఇవ్వగా అదేశాల మేరకు రామగుండం అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ మనోజ్ కుమార్ గుప్తా జమ్మికుంట రైల్వే స్టేషన్లో కాలినడక వంతెన నిర్మాణానికి సంబంధించిన స్థల అనుకూలతలను సోమవారం పరిశీలించారు. కొత్తపల్లి ప్రజలతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఫుట్ ఓవర్ వంతెన తోపాటు,ఎక్సలెటర్ , బుకింగ్ కౌంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. ఉన్నతాధికారులకు నివేదికను పంపించి త్వరలోనే వంతెన నిర్మాణం చేయనున్నట్లు గుప్తా తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ప్రజలు, బీ జె పి జిల్లా ఉపాధ్యక్షులు సంపత్ రావు,మల్లేష్,శ్రీనివాస్, రవి,రాజేష్,మధు,స్వరూప, నిరూప, కాంగ్రెస్ నాయకులు జమ్మికుంట పట్టణ మాజి అధ్యక్షులు కసుబోజుల వెంకన్న, మైనార్టీ సెల్ అధ్యక్షుడు సలీం పాషా,తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో త్రాగు నీటికొరత లేకుండా చర్యలు తీసుకోండి..



**హుజురాబాద్:ఫిబ్రవరి 03( మన వార్త ప్రతినిధి):** రానున్న వేసవికాలం దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో,మండలాల్లో,హుజురాబాద్,జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని వార్డులలో ఎలాంటి త్రాగు నీటికొరత లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని,దానికి సంబంధించిన ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను కోరారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్. గ్రామాల్లో బోర్లు చెడిపోయిన,మైనర్ రిపేర్లు ఉన్నట్లయితే అలాంటి వాటిని గుర్తించి మరమ్మతులు చేసేలా చర్యలు తీసుకోవాలని,వేసవిలో ప్రజలు తాగునీటికి ఇబ్బందులకు గురి కాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సారి ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ తెలిపిన తగ్గట్టుగా ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు పాటించాలని కోరారు.

## ఇంటర్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేత..




**జమ్మికుంట, మార్చి 03( మన వార్త ప్రతినిధి):** ఈనెల 5వ నుండి జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్షలు నెలద్యంలో జమ్మికుంట మరియు ఇల్లంతకుంట లోని కస్తూరిబా గాంధీ మోడల్ కళాశాలలోని విద్యార్థులకు బీ ఆర్ ఎస్ కార్యకర్త ఆకినపల్లి శిరీష పరీక్ష ప్యాడ్లను అందజేశారు. శ్రద్ధగా చదివి పరీక్షలు చక్కగా రాయాలని విద్య యొక్క గొప్పతనాన్ని తల్లిదండ్రుల కష్టాన్ని పిల్లలకి వివరిస్తూ మనమందరం గొప్పగా బ్రతకాలంటే రేపు మనం అనుకున్న లక్ష్యాలని చేరుకోవాలంటే విద్య ద్వారా మాత్రమే సాధ్యమని చెప్పారు.

## డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను విరమించుకోవాలి..

**హుజురాబాద్, మార్చి 03( మన వార్త ప్రతినిధి):** వరంగల్ దగ్గర మడికొండలో నిర్మించనున్న డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను మడికొండ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించే సరికి అక్కడి డంపింగ్ యార్డ్ ను ప్రభుత్వ అధికారులు చాకచక్యంగా హుజురాబాద్ లో ఏర్పాటు చేయుటకు ప్రయత్నాలు చేస్తున్నారు. దీనిలో భాగంగా స్థలాన్ని కూడా పరిశీలించారు. దీని వల్ల హుజురాబాద్ మరియు చుట్టూ ఉన్న పది గ్రామాల ప్రజలకు తీవ్రమైన విఘాతం కలుగుతుంది. వ్యవసాయక ప్రాంతమైన హుజురాబాద్ మండలం లో భూసారం, భూగర్భ జలాలు , వాతావరణం కాలుష్యం చెంది వ్యవసాయ పంటలు పండే అవకాశం కోల్పోతుంది. ప్రజలకు తీవ్రమైన అనారోగ్యం, శ్వాసకోశ వ్యాధులు, క్యాన్సర్, అలర్జీ వంటి సమస్యలు ఏర్పడతాయి. కావున ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ ఆలోచనను అధికారులు వెంటనే విరమించుకోవాలని హుజూరాబాద్ విద్యానగర్ కు చెందిన సీనియర్ సిటిజన్, రిటైర్డ్ పోస్ట్మాస్టర్ తాదూరి రామస్వామి మరియు ప్రజా సంఘాల నాయకులు వేల్పుల రత్నం, పాక సతీష్,వేల్పుల ప్రభాకర్, డాక్టర్ తడికమళ్ళ శేఖర్, మార్త రవీందర్,తునికి సమ్మయ్య, సందెల వెంకన్న, ఇమ్మడి దయాకర్, రామ్ రాజేశ్వర్, మరియు హుజురాబాద్ మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను కలిసిన వేంకటేశ్ గౌడ్



**గజ్వేల్ మార్చి 03 (మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదిపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్త పల్లి వేంకటశ్ గౌడ్ జన్మదిన సందర్భంగా సొమవారం కల్వకుంట్ల వంశిందర్ రావు తో కలిసి ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ ను కలిసి వారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది కెసిఆర్ నన్ను ఎంతో ఆప్యాయంగా పలకరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ. ఆశీర్వదించారు

## పవర్ ఫుల్ డైలాగ్స్ తో తెలుగులో ఛావా ట్రైలర్..




బాలీవుడ్ స్టార్ హీరో విక్కీ కౌశల్ నటించిన లేటెస్ట్ మూవీ ఛావా. ఫిబ్రవరి 14న విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సత్తా చాటుతోంది. ఛత్రపతి శంభాజీ మహారాజ్ జీవితగాథ ఆధారంగా తెరకెక్కించిన ఈ సినిమాకి బాలీవుడ్ ఆడియన్స్ ఫిదా అయ్యారు. హిస్టారికల్ బ్యాక్ డ్రాప్ లో వచ్చిన ఈ సినిమాకి బాలీవుడ్ డైరెక్టర్ లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించగా స్టార్ ఫిల్మ్ ప్రొడ్యూసర్ దినేష్ విజన్ నిర్మించారు. అయితే ప్రస్తుతం ఛావా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లతో దూసుకెళ్తున్న ఈ సినిమాను నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ తెలుగులో విడుదల చేసేందుకు సిద్ధమయింది. ఈ నెల 7న తెలుగు ప్రేక్షకుల ముందుకు ఈ చిత్రాన్ని తీసుకురానున్నారు. ఇందులో భాగంగా తాజాగా ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ చేసింది. తెలుగులో విడుదలైన ట్రైలర్ గూస్ బంప్స్ తెప్పిస్తోంది. ముఖ్యంగా విక్కీ కౌశల్ చెప్పిన పవర్ ఫుల్ డైలాగ్స్ అదిరిపోయాయి. మరాఠాల సింహం లేనప్పటికీ తన వేటను ఈ ఛావా కొనసాగిస్తాడు, గర్జనకు లొంగకపోతే పంజా వేటు తప్పదు అంటూ చెప్పే డైలాగ్స్ ఆకట్టుకుంటున్నాయి.